# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం | 3 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9




## క్రీడలతో మానసిక ఉల్లాసం

క్రీడాకారుల నైపుణ్యాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

2 లో



# రామలింగారెడ్డి సేవలు మరువలేనివి

- గన్ను, పెన్నుతో పోరాటం చేసిన మహానాయకుడు
- అరచేతిలో వైకుంఠం చూపుతున్న రఘునందన్‌రావు
- దుబ్బాక డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద దివంగత నేత రామలింగారెడ్డి విగ్రహ ఏర్పాటు
- ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి





దుబ్బాక టౌన్, అక్టోబర్ 02, మనం న్యూస్ః తెలంగాణ ఉద్యమంలో దుబ్బాక ప్రజలకు సారథిగా నిలిచి దుబ్బాకలో స్వరాష్ట్ర సాధన ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసిపడేలా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, స్వరాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసుకున్న మహానాయకుడు దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. రామలింగారెడ్డి ప్రజా నాయకుడిగాటీఆర్ఎస్ పార్టీకి, దుబ్బాక ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. దుబ్బాక పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన దివంగత నేత, మాజీ దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్ర హాన్ని సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సుజాత, తన యుడు సతీష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులతోపాటు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి హరీష్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు సోలిపేట రామలింగారెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుం చేసుకున్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించిన నాయకుడు లింగన్న మిగతా 2లో..



# చుక్ చుక్ చుక్...

- నిజమైన స్వప్నం
- నేడు అధికారికంగా పట్టాలెక్కనున్న ట్రైన్
- సిద్దిపేట నుండి సికింద్రాబాద్‌కు
- మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం



సిద్దిపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఒకప్పుడు రైలును చూసేందుకు ఖాజీపేట, సికింద్రాబాద్‌లకు వెళ్లిన ప్రజలు ఇకనుండి ఎంచక్కా రైలెక్కి కావాల్సిన చోటుకు చేరుకోబోతున్నారు. దశాబ్ధాల ఎన్నికల హామీగా మిగిలిన రైలు కల నేడు నిజం కాబోతుంది. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో మనోహరాబాద్ నుండి సిద్దిపేట మీదుగా రైలు మార్గానికి అనుమతులు తీసుకురాగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని మిగతా 2లో..

# తిరుపతిరెడ్డికి బిఆర్ఎస్ భారీ ఆఫర్!

- పార్టీ జిల్లా అధ్యక్ష పదవి...!
- మెదక్ ఎంపి టికెట్ కూడా ...!
- పద్మ గెలుపే లక్ష్యంగా హరీష్ పావులు
- మైనంపల్లి ఘాటు వ్యాఖ్యలకు బదులివ్వడానికి ట్రబుల్‌షూటర్ మాస్టర్ ప్లాన్
- మేమే గెలుస్తామంటున్న పద్మారెడ్డి



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ః ఎన్నో రాజకీయ పరిణామాలు... రాజీనామాలతో మెదక్ రాజకీయం రోజురోజుకు హాట్ టాపిక్‌గా మారుతుంది. ఈ నేపథ్యంలో మైనంపల్లి హరోహిత్‌కు మెదక్ నుండి పోటీకి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఓకే చెప్పడంతో మెదక్ డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పది సంవత్సరాల పాటు ప్రతి కార్యకర్త కష్టసుఖాలను పంచుకుంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన తనను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించలేదనే ఆవేదనతో తిరుపతిరెడ్డి మిగతా 2లో..






# చుక్ చుక్ చుక్....




మొదటి పేజీ తరువాయి..

కోరిన వాటాను ప్రస్తుత ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ మంజూరీ చేయగా మంత్రి హరీష్‌రావు నిరంతర పర్యవేక్షణ, భూ సేకరణలో సమస్యల పరిష్కారం, ల్యాండ్ అక్వైజిషన్ వంటి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు పరిష్కరించడం మూలంగా శరవేగంగా రైల్వే పనులు కొనసాగాయి. మంగళవారంనాడు సిద్దిపేట రైల్వే స్టేషన్ నుండి అధికారికంగా రియల్ రైలు హైదరాబాద్‌కు చుకుబుకు ... అంటూ బయల్దేరనుంది. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రైలును అధికారికంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారు.

**-ప్రయాణీకుల తాకిడి**

తొలిసారిగా సిద్దిపేట నుండి హైదరాబాద్‌కు రియల్ రైలు నడుస్తుండడంతో మొదటిసారి ఎక్కి అనుభూతిని పొందాలనే ఉద్దేశంతో సిద్దిపేట జనం ఆ అవకాశాన్ని దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు. తొలి మధుర క్షణాలను జీవిత కాల జ్ఞాపకాలుగా మలుచుకునేందుకు మొదటి రైలులోనే తమ ప్రయాణాన్ని కొనసాగించేందుకునేందుకు సోమవారం మధ్యాహ్నం నుండే సిద్దిపేట రైల్వే స్టేషన్‌లో టికెట్లు కొనుక్కునేందుకు క్యూలో నిల్చోవడం కనిపించింది. ఏది ఏమైనా సిద్దిపేట ప్రజల దశాబ్దాల స్వప్న సాకారం అయినందున ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుపతిరెడ్డికి బిఆర్ఎస్ భారీ ఆఫర్!

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారీ షాక్ ఇచ్చారు. ఈ క్రమంలోనే తిరుపతిరెడ్డికి అధికార టీఆర్ఎస్ పార్టీ భారీ ఆఫర్ ఇచ్చినట్లు జిల్లా వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్ పార్టీలోకి వస్తే జిల్లా అధ్యక్ష పదవితోపాటు మెదక్ ఎంపి టికెట్ కూడా ఆఫర్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. మెదక్‌లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా జిల్లా మంత్రి హరీష్‌రావు రంగంలోకి దిగాడు. మంత్రి హరీష్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగానే కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడానికి తిరుపతిరెడ్డికి భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా గత నెల రోజుల క్రితం మైనంపల్లి హనుమంతరావు మెదక్ అసెంబ్లీ స్థానంపై, హరీష్‌రావుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్‌రావు మైనంపల్లి వ్యాఖ్యలకు ధీటుగా బదులిచ్చేందుకు పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా భారీ ప్రణాళికలు వేస్తున్నట్లు స్పష్టమవుతుంది. నోటిదాకా వచ్చిన మెతుకులు చేజారిపోయినట్లు తనకే వస్తుందని ఆశించిన మెదక్ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మైనంపల్లి రోహిత్‌కు ఓకే చెప్పడంతో తీవ్ర నిరాశకు గురైన తిరుపతిరెడ్డి ఎలాగైనా మైనంపల్లి కుటుంబానికి వ్యతిరేకంగా పని చేయాలని నిర్ణయించుకొని అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరడమే సరైన నిర్ణయంగా భావించినట్లు తెలుస్తుంది. ఈ మేరకే బిఆర్ఎస్‌తో సంప్రదింపులు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తుంది. ఏదేమైనా రానున్న రోజుల్లో మెదక్ నియోజకవర్గంలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

# రామలింగారెడ్డి సేవలు మరువలేనివి

మొదటి పేజీ తరువాయి..

విగ్రహాన్ని తన చేతులతో ఆవిష్కరించాల్సి వస్తుందని ఏనాడూ అనుకోలేదని, ఇది తనను ఎంతగానో బాధిస్తుందని కాసింత ఆవేదన వ్యక్తం చేశారు. రామలింగారెడ్డి అంటేనే వైవిద్యాల సమ్మేళనం అని, వామపక్ష భావజాలం, జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పెన్ను,గన్నుతోపోరాటం చేసిన వ్యక్తిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని దుబ్బాక నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలుపుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో నేను రామలింగారెడ్డి జోడెడ్లుగా కలిసి పని చేశామని, మానుకోట, మనోహరాబాద్ రైల్వే రోకో, హైదరాబాద్ ఇందిరా పార్కుల వద్ద కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేసినట్లు నాటి జ్ఞాపకాలను ఆయన నెమరువేసుకున్నారు. నాడు దుబ్బాక అభివృద్ధికి రామలింగారెడ్డి స్వయంగా ప్రారంభించిన పనులను నేటి ఎమ్మెల్యే రఘునందన్‌రావు రిబ్బన్ కట్ చేస్తున్నాడు తప్ప కొత్తగా ఆయన దుబ్బాకకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా దుబ్బాక ప్రజలకు రఘునందన్‌రావు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో రఘునందన్‌రావు మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని, తిరిగి దుబ్బాక అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈసారి రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని, కావున దుబ్బాక ప్రజలంతా బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని తిరిగి దుబ్బాకను అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని, దుబ్బాక అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయసహకారాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా సోలిపేట కుటుంబానికి సైతం తాను అండగా ఉంటానని, వారి కుటుంబాన్ని రాజకీయంగా నిలబెడుతానన్నారు. అనంతరం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సోలిపేట రామలింగారెడ్డి దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసమే అనుక్షణం పరితపించే వాడన్నారు. రామలింగారెడ్డి మరణం చాలా బాధాకరమని, నేడు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి రామలింగారెడ్డి మరణానంతరం ముందుకు సాగలేదని, అటు బీజేపి, ఇటు కాంగ్రెస్ పార్టీలు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. దుబ్బాక ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా తానుంటానని, ప్రతి సమస్యను మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎస్సీ ఎస్టీ కార్పోరేషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# క్రీడలతో మానసిక ఉల్లాసం

దౌల్తాబాద్, అక్టోబర్ 02, మనం న్యూస్ః క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృఢత్వానికి ఎంతగానో దోహదపడుతాయని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. దౌల్తాబాద్ పరిధిలోని లింగరాజుపల్లి ఎంజేపి గురుకుల పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 15 గురుకుల బాలుర పాఠశాలల నుండి హాజరైన 400 మంది విద్యార్థులు, ఏడు కళాశాలల నుండి హాజరైన 170 మంది విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 క్రీడా విభాగాల్లో ఆర్‌సిఓ ప్రభాకర్‌తో కలిసి వివిధ క్రీడలను సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో అన్ని రకాల ఉద్యోగాలు పొందడంలో ఎంతగానో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లయితే రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి, రాష్ట్రానికి, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతోపాటు తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించిచన వారవుతారన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్లు, బాత్‌రూమ్‌ల ఇబ్బందులు ఉన్నట్లు తన దృష్టికి తీసుకురాగా వెంటనే కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్‌ను పిలిచి పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. అలాగే పాఠ శాల మైదానంలోని గడ్డిని తీసివేయడానికి అదనంగా రూ. 50 వేలు ఇవ్వాలని కోరగా రేపు రొటోవేటర్‌తో మైదానాన్ని శుభ్రం చేసి పండ్ల మొక్కలు పెట్టేందుకు సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు ప్రిన్సిపల్ శోభారాణి, సర్పంచ్ కేత కనకరాజు ఎమ్మెల్యేకు పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓడిన వారు కుంగిపోకుండా, గెలిచిన వారు పొంగిపోకుండా క్రీడలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడల ద్వారా క్రీడాకారుల మధ్య సఖ్యత, నాయకత్వ లక్షణాలు, సహాయం చేసే తత్వం పెంపొందుతాయన్నారు. ప్రతి ఒక్కరు మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి





# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



కొమురవెల్లి, అక్టోబర్ 02, మనం న్యూస్ః బీజేపి కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు దండ్యాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి కొమురవెల్లిలో పాలాభిషేకం నిర్వహించారు. సిద్దిపేటకు రైలు రావడంలో భాగంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద స్టేషన్

## బీజేపితోనే రైల్వేస్టేషన్ సాధ్యమైందన్న బీజేపి నాయకులు

నిర్మాణం, హాల్టింగ్ సదుపాయం కేవలం బీజేపి పార్టీతోనే సాధ్యమైందన్నారు. ఈ మేరకు సోమవారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేష్ యాదవ్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగు సురేష్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి ఎంతో సుదూర ప్రాంతాల నుండి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు ఇతర రాష్ట్రాల నుండి కూడా స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తుంటారన్నారు. ఈ ప్రాంతంపై కేంద్ర బీజేపి సర్కార్ దృష్టి సారించి కొమురవెల్లిలో భక్తుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల జనరల్ సెక్రటరీ బొడుగం కృష్ణారెడ్డి, కొమురవెల్లి మండల ఉపాధ్యక్షులు స్వాములపల్లి బిక్షపతి, గన్నెబోయిన శ్రీనివాస్, సనాది కర్ణాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్‌జనగామ తిరుపతి, దళిత మోర్చ మండల అధ్యక్షులు బ్రాహ్మణపల్లి బాబు, కటకం అమరేందర్, శివకుమార్, సందీప్, హరికృష్ణ, అనిల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్ః తుక్కాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బక్రెంకల లక్ష్మి మరణ వార్త తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు చంద్రం ముదిరాజ్ మృతురాలి కుటుంబానికి రూ. 3 వేల ఆర్థిక సాయం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు సింధు మహేష్, వార్డు మెంబర్ బి. మురళి, యూత్ అధ్యక్షులు జి. రమేష్, బీజేపిపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బక్కి వెంకటయ్యను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




తొగుట, అక్టోబర్ 02, మనం న్యూస్ః రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా నియామకమైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బక్కి వెంకటయ్యను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో ఎంతో అనుభవం కలిగిన బక్కి వెంకటయ్యకు అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గోవర్ధనగిరి సర్పంచ్ తోయేటి ఎల్లం, మాజీ ఏఎంసి చైర్మన్ బక్కి కనకయ్య, నాయకులు పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గొడుగు ఐలయ్య, దుబ్బాక కనకయ్య, సుతారి రాములు, పాత్కుల బాలేష్, మంతూరు రమేష్, మంగలి యాదగిరి, మంగ యాదగిరి, సుతారి రాంబాబు, పులిగారి గణేష్, కల్లెపు నరేష్‌కుమార్, జీడిపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

### గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల వినతి... నల్ల బ్యాడ్జీలతో నిరసన

కొమురవెల్లి, అక్టోబర్ 02, మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా జర్నలిస్టులు మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.





ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం' పేరుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మిత్రులు మాట్లాడుతూ జాతీయ మీడియా రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ జర్నలిస్టులకు కేంద్రం రైల్వే పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్‌ల సాధనకు గాంధీ జంయతి సందర్భంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మాంకాల నగేష్, తాళ్లపల్లి రాజు గౌడ్, కాపర్తి మల్లికార్జున్, కొయ్యడ నరేష్, అంబడ్పల్లి నాగరాజు, రవిందర్‌రెడ్డి, ముత్యం విజయకుమార్ గౌడ్, జైన నరేష్, చింతల గణేష్, వెంకి, కనకయ్య, అంబరపల్లి ఈశ్వర్, సిల్వర్ నవీన్‌తోపాటు పాల్గొన్నారు.

# జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

## నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు



కొండపాక, అక్టోబర్ 02, మనం న్యూస్ః మీడియాపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని, జాతీయ మీడియా రక్షణ చట్టం తీసుకురావాలని, జాతీయ మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేసి అక్రిడేషన్ కార్డులు ఉన్న వారందరికీ రైల్వే పాస్‌లు అందించాలని డిమాండ్ చేస్తూ కొండపాక జర్నలిస్టులు నిరసన తెలిపారు. కొండపాక మండల జర్నలిస్టుల అధ్యక్షులు నిమ్మ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మీడియాపై ఉన్న ఆంక్షలు తొలగించాలని, వివిధ ప్రాంతాల్లో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# స్టీల్ బాటిళ్లు.. టిఫిన్ బాక్సుల పంపిణీ



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 02, మనం న్యూస్ః ఉపాధిహామీ కార్మికులకు మంత్రి హరీష్‌రావు చొరవతో స్టీల్ వాటర్ బాటిళ్లు, స్టీల్ టిఫిన్ బాక్స్‌లు, బ్యాగులు పంపిణీ చేసినట్లు మిట్టపల్లి సర్పంచ్ వంగలక్ష్మి, నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీలో ప్లాస్టిక్ నిర్మూలన దిశగా ఉపాధిహామీ కార్మికులకు స్టీల్ వాటర్ బాటిళ్లు, టిఫిక్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి భవిష్యత్తులో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి కార్మికులకు స్టీల్ సామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధిహామీ కార్మికులు ఇకపై పని చేసే సమయంలో ప్లాస్టిక్ వాడకుండా వీటినే వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొండపాక, అక్టోబర్ 02, మనం న్యూస్ః నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని ఎన్ఆర్ఈజిఎస్ సభ్యురాలు కోల సద్గుణ రవిందర్ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని బొంబాయి గ్రామానికి చెందిన పలువురికి టిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. బొప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ కోల శ్రీనివాస్, కుకునూరుపల్లి వార్డు సభ్యులు శ్రీలత అనిల్‌కుమార్, రాచకొండ కనకయ్య, తెరాస నాయకులు కోల రవి, ఎండి ఉమర్‌ఖాన్, కొంతం రవి, పాల నరేష్, కోల బాలచందర్, బురమైన నర్సింలు, గౌటి స్వామి పాల్గొని పి. కృష్ణవేణి రూ.55 వేలు, పి. నవీన్‌కు రూ.25 వేలు, కుకునూరుపల్లి, బొబ్బాయిపల్లి గాండ్ల కృష్ణ రూ. 55 వేలు, దండుగుల బాల్‌రాజుకు రూ. 26 వేలు, ముద్దాపూర్‌కు చెందిన కొంతం బాలవ్వకు రూ. 60 వేల చెక్కులు మంజూరు కాగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం మహేష్, ముద్దాపూర్ సర్పంచ్ గ్రామ కమిటీ అధ్యక్షులు రెప్పల స్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తూం శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# నినాదాలు నిజమయ్యే

**రేపు సిద్దిపేటలో రైలు కూత**

**5వ తేదీన వేయి పడకల ఆసుపత్రి ప్రారంభం**

**సిద్దిపేట ఎదుగుదలకు పునాది కోమటోళ్లే**

**రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**



సిద్దిపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః ఒకనాడు ఎన్నికలొచ్చాయంటే చాలు సిద్దిపేట జిల్లా కేంద్రం సిద్దిపేటకు రైలు, గోదావరి నీళ్లు అంటూ గోడల మీద రాతలు, ఎన్నికల నినాదాలకే పరిమితమయ్యాయని, కానీ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో అతి తక్కువ సమయంలోనే నాటి నినాదాలను నిజం చేసుకున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, పర్యాటకం, వాణిజం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి రంగంలోనూ సిద్దిపేట రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. సోమవారంనాడు కరీంనగర్ బైపాస్ రోడ్డులో వైశ్య కన్వెన్షన్ హాల్‌ను మంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట నా కుటుంబమని, ఎందులో కూడా సిద్దిపేట తక్కువ ఉండొద్దన్న ఉద్దేశంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, ఫలితంగానే నేడు రాష్ట్రం యావత్తు సిద్దిపేట వైపు చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సిద్దిపేట జిల్లాను సాధించుకున్నామని, కాళేశ్వరం ప్రాజెక్టులో గోదావరి నీళ్లు తెచ్చుకున్నామని, ఇక వాణిజ్య రంగానికి అత్యంత ఊతమిచ్చే రైలు కూడా వచ్చిందని, రేపటి రోజున అధికారికంగా షటిల్ ట్రైన్ ప్రారంభించుకోబోతున్నందున సంతోషంగా ఉందన్నారు. వ్యాపార వాణిజ్య రంగాల్లో సిద్దిపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం మెరుగుపడాలని, ముఖ్యంగా రైలుంటే ముడి సరుకులను తెచ్చుకునేందుకు వ్యయం తక్కువయ్యే అవకాశం ఉంటుందని, రాబోయే రోజుల్లో సిద్దిపేట మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ నాడు కేంద్ర మంత్రిగా సిద్దిపేటకు రైలును తీసుకువచ్చేందుకు అనుమతులు తీసుకువస్తే నేడు ముఖ్యమంత్రి అయ్యాక శరవేగంగా సిద్దిపేటకు రైలు చుక్ చుక్ అంటూ వచ్చిందన్నారు. పేదవారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సిద్దిపేటలో ఈనెల 5వ తేదీన వేయి పడకల ఆసుపత్రిని ప్రారంభించుకోబోతున్నామని, గుండె సంబంధమైన, కిడ్నీ వ్యాధి, కీమోథెరపీ వంటి వాటికి సైతం ఆధునిక పద్ధతుల్లో స్థానికంగానే వైద్య సేవలు అందుతాయన్నారు. కొద్ది రోజుల్లోనే రంగనాయక సాగర్ బెస్ట్ టూరిజం స్పాట్‌గా రూపుదిద్దుకోబోతుందని, ది బెస్ట్ డెస్టినేషన్ సెంటర్గా రంగనాయక సాగర్ మారబోతుందన్నారు. సిద్దిపేట నేడు ఈ స్థాయికి అభివృద్ధి చెందిందంటే పునాది వేసింది మాత్రం స్థానిక వైశ్యులే అన్నారు. కేవలం వ్యాపారం పైన మాత్రమే దృష్టి పెట్టకుండా సామాజిక సేవా కార్యక్రమాలు, దైవ కార్యక్రమాల్లో విస్తృతంగా భాగస్వామ్యం కావడం మూలంగానే సిద్దిపేట నేడు ఈ ఖ్యాతిని పొందిందన్నారు. హనుమాన్ మాలాధారులకు బిక్ష కార్యక్రమాన్ని, అయ్యప్ప మాలధారులకు బిక్షను మొదలుపెట్టింది సిద్దిపేట వైశ్యులేనని, కేదర్‌నాథ్, బద్రినాథ్‌లలో మన ఆహారాన్నే అందిస్తున్నారని, రాబోయే రోజుల్లో అయోధ్యలోనూ మన ఆహారాన్ని ఉచితంగా భక్తులకు అందించేందుకు వైశ్యులు చేస్తున్న కృషి గొప్పదన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వైశ్యులకు వ్యాపారం చేసుకోవడంలో మరింత సౌలత్ కల్పించామని, ఒకనాటి మామూళ్లు, వేధింపులు బంద్ అయ్యాయన్నారు. రూ.7 కోట్లతో అభివృద్ధి చేసిన కన్వెన్షన్ హాల్‌కు మిగులు పనుల నిమిత్తం మరో రూ. 2.50 కోట్లు అవసరం కానున్నాయని, చేయి తిరగగానే వాటిని కూడా సమకూర్చుతామన్నారు. నిజామాబాద్ శాసనసభ్యులు గణేష్ బిగాల మాట్లాడుతూ వైశ్యుల గౌరవాన్ని పెంచిన సర్కారు బిఆర్ఎస్ సర్కార్ అన్నారు. ఒకరికి డబ్బులు సంపాదించడంలో కిక్కు ఉంటుందని, మరికొంతమందికి పదవులు పొందడంలో కిక్కు ఉంటుందని, కానీ హరీష్‌రావుకు మాత్రం ప్రజలకు సేవ చేస్తే వారి ఆనందంలో భాగం పంచుకోవడంతోనే కిక్కును పొందుతారన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలపై స్పందిస్తూ వెనువెంటనే పరిష్కార మార్గాన్ని వెతికే గొప్ప నాయకుడు హరీష్‌రావు అంటూ కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో హరీష్‌రావు మెజార్టీ ఒక రికార్డు కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్, మాజీ టూరిజం ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్,మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రం, వైశ్య ప్రతినిధులు మురంశెట్టి రాములు, నందిని శ్రీనివాస్, అనిల్ శ్రీను, కొమురవెల్లి అంజయ్య, ఐత రత్నాకర్, సోమ శ్రీకాంత్, కొమురవెల్లి చందు, పుల్లూరి శివకుమార్, కుర్తివాడ లక్ష్మణ్, పోశెట్టి శ్రీకాంత్, కాసనగొట్టు స్వప్న, గట్టు అపర్ణ, చీకోటి మధుసూదన్, జిల్లా శ్రీనివాస్, మాంకాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**-మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ఇవ్వాలంటున్న కిష్టంపేట గ్రామస్తులు**



కొమురవెల్లి, అక్టోబర్ 02, మనం న్యూస్ః మండలంలోని కిష్టంపేట గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదివారం హాజరయ్యారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్ష నాయకులైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిలు నిరూపిస్తే గోషిగొంగడి ధరించి జీవితాంతం తిరుగుతానన్నారు. ఎంపిలుగా ఉన్న రేవంత్‌రెడ్డి కిషన్‌రెడ్డిలు దమ్ము, ధైర్యం ఉంటే దేశంలో రాష్ట్రానికిరావాల్సిన 94 వేల కోట్లు తీసుకురావాలన్నారు. కిషన్‌రెడ్డికి సోయి ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రాజెకుటల్లో దేనికి జాతీయ హోదా ఇస్తారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుబంధు, పెన్షన్, కళ్యాణలక్ష్మి, రైతుబీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలతో ఒక్కో గ్రామానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించి తొమ్మిదేళ్లుగా అభివృద్ధి చేయిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సిలువేరు సిద్ధప్ప, ఎంపిపి తలారి కీర్తన, చేర్యాల ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మల్లన్న ఆలయ మాజీ ఛైర్మన్ గీస బిక్షపతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సిద్ది కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



లక్కీ మార్షల్ ఆర్ట్ అకాడమీ మాస్టర్ రాజు ఆధ్వర్యంలో

## జాతీయ ఛాంపియన్‌షిప్

**గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహణ**

పటాన్‌చెరు, అక్టోబర్ 02, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణంలోని జిహెచ్‌ఎంసి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో మాస్టర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థంగా 9వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, ఏఎంసి ఛైర్మన్ విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు. గెలిచిన విజేతలకు వారి చేతుల మీదుగా ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ రాజు యాదవ్, మాస్ట రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తనయుడు విష్ణువర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో 4 రాష్ట్రాల టీమ్‌లు 2000 మంది పాల్గొన్నారన్నారు. విజేతలకు రూ. 50 వేల ప్రైజ్‌మనీ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, ఎంపిపి యాదగిరి యాదవ్, ఏఎంసి ఛైర్మన్ విజయ్ కుమార్, మాస్టర్‌లు లక్కీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగులపై ప్రభుత్వం చిన్నచూపు

**జిఓ నెం. 2 రద్దు చేయాలి**




సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 02, మనం న్యూస్ః ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కాల్వ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ నెం. 2 తీసుకువచ్చి ప్రమోషన్‌ల విషయంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని, ఈ జిఓ వలన గత నెలలో జరిగిన పజిహెచ్‌ఎం ప్రమోషన్‌లలో 105 పోస్టులు కోల్పోవడం జరిగిందన్నారు. జిఓ 2 ను రద్దు చేసి జిఓ 5ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కెమ్మసారం రవిందర్, అసోసియేషన్ అధ్యక్షులు హేమచందర్, సత్యకృష్ణ, పార్థసారథి, లక్ష్మణ్, శంకర్, నాయక్, మల్లయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్పీ రమణకుమార్



సంగారెడ్డి, అక్టోబర్ 02, మనం న్యూస్ః ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్పీ రమణకుమార్ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం కంది మండల కేంద్రంలోని జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు అహింసా మార్గాన్ని ఎన్నుకోవాలని సూచించారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎస్పీ వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణకు బీజేపీ చేసిందేమిటి

- ఓట్ల కోసమే బీజేపీ ప్రకటనలు
- పసుపు బోర్డు పై రెండో సారి హామీ
- కాంగ్రెస్ నెరవేర్చని హామీలుంటే చర్చకు సిద్ధం
- బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం
- బీజేపీ నాయకులు డి.ఎన్.ఏ.పరీక్ష చేసుకోవాలి
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్,అక్టోబర్ 2,(మనం న్యూస్):గత తొమ్మిదేండ్లలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేసిందో చెప్పాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ గౌడ్ డిమాండ్ చేసారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ వేదికలు వేరైనప్పటికి బీజేపీ, బీఆర్ఎస్ టార్గెట్ కాంగ్రెస్ పార్టీపైనే ఉందని ఆయన మండిపడ్డారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు పై మోడీ చేసిన ప్రకటన ఎన్నికల స్టంట్ అన్నారు. తెలంగాణ ఏర్పాటును తప్పు పట్టిన నరేంద్రమోడీకి మద్దతిస్తున్న తెలంగాణ బీజేపీ నాయకులు డిఎన్ఏ పరీక్షలు చేపించుకోవాలన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు పై తొమ్మిది సంవత్సరాల తర్వాత ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రకటన పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తెలంగాణ విభజన హామీ అయిన తెలంగాణ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో స్థలం మీరివ్వలేదని ఒకరంటే, అనుమతి మీరివ్వలేదని పరస్పర విమర్శలు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సభను తలపించే విధంగా ఏర్పాటు చేసిన సభలో ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు పై ప్రకటన చేసారన్నారు. రెండు పార్టీలు మళ్లీ అధికారంలోకి రావని తెలిసే ఎన్నికల ముందు ప్రకటనలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. విభజన హామీలు నెరవేర్చలేని మోడీ తెలుగులో రెండు ముక్కలు మాట్లాడి ఈ తెలంగాణకు ఏదో చేసినట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణను అవమానపరిచే విధంగా మాట్లాడిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, పార్టీని తెలంగాణ రక్తమున్న ఏ పౌరుడు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో బీజేపీ నాయకులమని చెప్పుకునే వారు బీజేపీ నాయకులు వారు నిజమైన తెలంగాణ పౌరులు కాదా అన్నారు. లేదంటే డిఎన్ఏ పరీక్ష చేపించుకోవాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి వచ్చినపుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ ఆయనను కలిసి అడగవలసి ఉంటుందన్నారు. 2004 నుండి 2014 తెలంగాణ ఏర్పాటు ప్రకటన వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చి నెరవేర్చని హామీ ఏదైనా ఉందా అనే విషయం పై మంత్రి కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలంటూ సవాలు విసిరారు. డబుల్ బెడ్‌రూమ్ హామీ ఏమైందని కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూమి, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికో ఉద్యోగంలాంటి అనేక గ్యారంటీ లేని హామీలు ఇచ్చింది మీరు, గ్యారెంటీగా ఇచ్చిన హామీలను అమలు చేసింది మేము అన్నారు.



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పై ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలో ఈర్ష్య మొదలైందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, గతంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించడంతో పాటు బిజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను గడప గడపకు వెళ్లి మా కార్యకర్తలు వివరిస్తారన్నారు. ఏఐసిసి ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాలకు సంబంధించి హైదరాబాదులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రచార ప్రక్రియ పటిష్టంగా కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, నాయకులు పున్న సది, దూలం శ్రీనివాస్‌గౌడ్, వెన్న రాజు, భీక్య, ఎం.డీ.హసన్, కుమార్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# గాంధీ చరిత్రను వక్రీకరిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు

-గాంధీ త్యాగాన్ని ప్రజలు మరువలేరు

- కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్,అక్టోబర్ 2,(మనం న్యూస్): మహాత్మా గాంధీ చరిత్రను వక్రీకరిస్తే భవిష్యత్తులో వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిలను సోమవారం నిర్వహించారు. ఈ వేడుకలకు పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు ఈ దేశానికి వాళ్లే స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చినట్లుగా చరిత్రను వక్రీకరించి మహాత్మా గాంధీ చేసిన త్యాగాన్ని కనుమరుగు చేసే విధంగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 70 సంవత్సరాల ఆజాదీకా ఉత్సవాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ,





నెహ్రూ చరిత్ర లేకుండా స్వాతంత్ర్యం ఉందా అన్నారు. రాజకీయ వైశ్యామ్యాలతో గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో మీ పేరు ఉచ్చరించే వారు కూడా ఉండరనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఘనంగా జరుపుకుంటున్న మహాత్మా గాంధీ జయంతి రోజును తప్పుదోవ పట్టించడానికి కొత్త అంశాలను తెరమీదకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా గాంధీ చరిత్రను, గాంధీ త్యాగాన్ని ప్రజలు మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, నాయకులు పున్న సది, దూలం శ్రీనివాస్‌గౌడ్, వెన్న రాజు, భీక్య, ఎం.డీ.హసన్, కుమార్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# కలిసి ఉంటే కలదు సుఖం

మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు



సిద్దిపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ ప్రతినిధి: అందరూ కలిసి ఉంటే సుఖశాంతులతో సంతోషమైన జీవితాన్ని గడపవచ్చని మున్సిపల్ చైర్మన్ మంజుల అన్నారు. మంత్రి హరీష్‌రావు ఆదేశానుసారం మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్ నాయిని చంద్రం,పర్యావరణ ప్రేమికురాలు డా. శాంతితో కలిసి పట్టణంలోని 2వ వార్డు కేసీఆర్ నగర్‌లో ఋతుప్రేమపై అవగాహన కల్పించి ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సకల హంగులతో ఇండ్లను నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఇక్కడ నివసించే ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మహిళలకు రుతుచక్రం దేవుడిచ్చిన గొప్ప వరమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి సరోజనా దేవి, డిపిఓ దేవకి దేవి, సిపి శ్వేత సోదరి గీత, మెప్మా అధికారులు సాయికృష్ణ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో రూ. 51 వేలకు వినాయకుడి లడ్డూ కైవసం

సంగారెడ్డి, అక్టోబర్ 02, మనం న్యూస్: గణేష్ నిమజ్జనంలో భాగంగా పిఎస్ఎంఎల్ కాలనీలో కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యం గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ మందిర్ గణేష్ లడ్డు వేలం పాట నిర్వహించారు. ఇందులో మఠం రాచప్ప స్వామి లడ్డూనను రూ. 51 వేలు పాడి దక్కించుకున్నారు. హనుమాన్ మందిర్ కమిటీ వారు తదనంతరం రాచప్ప స్వామికి శాలువాతో సన్మానించి గణేషున్ని పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాచప్ప మాట్లాడుత గణేష్ లడ్డు వేలంపాటలో దక్కించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా లడ్డు వేలం చేయడం జరిగిందన్నా. ఈ బీట్‌లో రాచప్ప అత్యధికంగా లడ్డును పాటపాడి దక్కించుకోవడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా లడ్డు బీటు వేసి ఆ మహా ప్రసాదం ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో హనుమాన్ మందిర్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల డిమాండ్‌లను పరిష్కరించాలి

## గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల వినతి

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

సిద్దిపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల, పత్రికా మీడియా సంస్థల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు రంగాచారి అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై, పత్రికా మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల పట్ల కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గాంధీ జయంతి రోజున ఇండియన్ జర్నలిస్టు యూనియన్ 'సేవ్ జర్నలిజం' పేరిట దేశవ్యాప్త కార్యక్రమానికి పిలుపు నివ్వగా జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రెస్‌క్లబ్ నుండి మున్సిపల్ ఆఫీస్ మీదుగా గాంధీ విగ్రహం వరకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం ముందు బైఠాయించి ధర్నా చేసి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రంగాచారి మాట్లాడుతూ ఐజేయు మూడు ప్రధాన డిమాండ్‌లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచిందని,






జాతీయ స్థాయిలో మీడియా రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డున్న జర్నలిస్టులకు రాయితీపై రైల్వే పాస్‌లు అందించాలని కోరిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఐజేయు చేసిన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. యూనియన్ కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ చర్యలు పత్రికా రంగానికి, మీడియా రంగానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నెల్లుట్ల వెంకటరమణారావు, సంజీవరెడ్డి, యాదవరెడ్డి, రఘునందన్, ఆకుల పాండు, మజ్జు, ఫయాజ్ అతీజ్, యూసుఫ్, సీనియర్ జర్నలిస్టులు కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్, మైసారెడ్డి, యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి రంగధాంపల్లి శ్రీను, జర్నలిస్టులు రామకృష్ణ, స్వామి, సతీష్, సాజిద్, కార్యవర్గ సభ్యులు జిగురు పరమేశ్వర్, మాచర్ల వెంకటేశ్వర్లు, సతీష్, స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మహేష్, ఐత శ్రీను, రాంరెడ్డి, రాజాబాబు, ఇంద్రశేఖర్, రాము, స్వామి, వంశీ, వీడియో జర్నలిస్టులు గిరి, వెంకట్, చందు, ఫోటో జర్నలిస్టులు బింగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి, అక్టోబర్ 02, మనం న్యూస్ః అంగన్‌వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడి ఉద్యోగులకు సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు ఉన్నారన్నారు. వారు పదిహేను రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల తర్వాత డిమాండ్‌లు నెరవేరుస్తామని ప్రభుత్వం చెప్తే మీరు ఆలోచన చేయాలని, కేసీఆర్ మాటలు మాయమాటలని, అందుకు అంగన్‌వాడీలు మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సీఎం ఎవరున్నా ఇక్కడ ఎమ్మెల్యేగా నేనే ఉండాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనిన్నారు. త్వరలో ఢిల్లీ వె ళ్తున్నానని, రాహుల్‌గాంధీకి వీరి సమస్యను విన్నవిస్తానని తెలిపారు. వారికి కనీస వేతనం రూ. 26 వేలు, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మీ డిమాండ్‌లు నెరవేరుస్తామని ఎమ్మెల్యే జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

## మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర



అమీన్‌పూర్, అక్టోబర్ 02, మనం న్యూస్ ప్రతినిధిః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ వైస ఛైర్మన్ నందారం నరసింహగౌడ్ ఆవరణలోని గణేషున్ని నిమజ్జన శోభాయత్ర నరసింహగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డిలు హాజరయ్యారు. లడ్డూ వేలంపాటలో రాజశేఖర్‌రెడ్డి రూ. 20 లక్షల వేయి రూపాయలకు కైవసం చేసుకున్నారు. వెండి నాణేలు వేలంపాటలో మొదటిది రూ.1 లక్ష 40 వేలకు నందారం సందీప్ గౌడ్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా శోభాయాత్ర జరుగుతుందన్నారు. గణనాథునికి పూజలు నిర్వహించి గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఆయురారోగ్యాల తో ప్రజ లంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



దౌల్తాబాద్, అక్టోబర్ 02, మనం న్యూస్ః నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జనగామ సతీష్, కరుణాకర్, ఆంజనేయులు ఆధ్వర్యంలో



దౌల్తాబాద్ మండల నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నాయిబ్రాహ్మణులు ఎంతో వెనుకబడి ఉన్నందున వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. దౌల్తాబాద్, గోవిందాపూర్, ముబారస్‌పూర్, సూరంపల్లి, దొమ్మాట, ఉప్పరపల్లితోపాటు అన్ని గ్రామాల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల కమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షులుగా స్వామి కౌకూరి నాయి, ఉపాధ్యక్షులుగా పయ్యావుల యాదగిరి, కోశాధికారిగా పయ్యావులు శేఖర్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, గణేష్, సత్యం, అంజయ్య, సిద్ధిరాములు, యాదగిరి, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, కృష్ణ, మహేష్, శ్రీధర్, నాగరాజు, ఏగొండ స్వామి, చిన్న మల్లేశం, పయ్యావుల శంకరయ్య, సత్యం తదితరులు ఉన్నారు.

## ఏ గ్రేడ్ మున్సిపాలిటీలో మారనున్న అమీన్‌పూర్ మున్సిపాలిటీ: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



అమీన్‌పూర్, అక్టోబర్ 02, మనం న్యూస్ః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామం ముఖ ద్వారం లో ఉన్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి , ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు మనకు స్వాతంత్ర్యం కోసం ఎంతగానో కష్టపడ్డ మహానుభావుడన్నారు. అభివృద్ధి పథంలో శరవేగంగా ముందుకెళ్తున్న అమీన్‌పూర్ మున్సిపాలిటీ ఇంకా అభివృద్ధి చెందుతుందని, త్వరలో ఏ గ్రేడ్ మున్సిపాలిటీగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపిల నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



సదాశివపేట, అక్టోబర్ 02, మనం న్యూస్ః సదాశివపేట మండలంలోరి రేజింతల్ గ్రామంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపి పార్టీలకు చెందిన పంచాయతీ వార్డు సభ్యులు 70 మది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి జిల్లా పార్టీ అధ్యక్షులు, టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వార్డు సభ్యులు మక్సూద్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఉండి స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాకు అందుబాటులో ఉండక అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మమ్మల్ని పట్టించుకునే నాదుడే లేకపోవడంతో సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్లో చేరడం జరిగిందన్నారు. చింతా ప్రభాకర్ రేజింతల్ గ్రామాభివృద్ధికి తోడ్పడుతారనే ఉద్దేశంతో పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుత రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపడుతున్న సీఎం కేసీఆర్ పథకాలకు ఆకర్షితులై నేడు ఎంతో మంది బిఆర్ఎస్లో చేరుతున్నారన్నారు. రైతులకు 24 గంటల కరెంటు, రైతుబీమా, రైతుబంధు వంటివి అమలు చేసి ప్రజా నాయకుడిగా నిలిచారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల రమేష్, ఉప సర్పంచ్ మధుకర్‌రెడ్డి, ఎంపిపి తౌంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ ఛైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం









సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 02, మనం న్యూస్: అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించి గాంధీజీ ఎందరికో స్ఫూర్తినిచ్చారని మున్సిపల్ చైర్మన్ మంజుల అన్నారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దిపేట అర్బన్ గ్రామాలైన పొన్నాల, మిట్టపల్లి, ఎన్సాన్‌పల్లి, ఎల్లుపల్లి గ్రామాల్లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి








నివాళులర్పించారు. గ్రామ సభలో గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా డిపిఓ దేవకి దేవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ సేవలు మరువలేనివన్నారు. రూరల్ గ్రామాల్లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయా గ్రామాల సర్పంచ్‌లు నివాళులు అర్పించారు. రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో గాంధీజీ చిత్రపటాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుస్తుం మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహం పాటించి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి ప్రపంచ దేశాలకు మార్గదర్శకుడైనాడన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మహాదానం

### పిఎంకే యువసేన సభ్యులు



సంగారెడ్డి, అక్టోబర్ 02, మనం న్యూస్: అన్ని దానాల కన్నా అన్నదానం మహాదానని పిఎంకే యువసేన సభ్యులు అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలోని పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, రోగులు, బాటసారులు అన్నదానం స్వీకిరంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్నదానం చేపట్టిన దాతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎంకే యువసేన సభ్యులు ప్రదీప్ గౌడ్, ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్, జంజీర్, సిద్ధు, బంటి, అరుణ్, భాను, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ర్యాలీని జయప్రదం చేయాలి

### నియోజకవర్గ ముదిరాజ్ జేఏసి నాయకులు

గజ్వేల్, అక్టోబర్ 02, మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలో ఈనెల 4న చేపట్టిన ముదిరాజ్ సింహ గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని నియోజకవర్గ ముదిరాజ్ జేఏసి నాయకులు గుంటుకు శ్రీను రాగుల రాజు పిలుపునిచ్చారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం ఎదుట సోమవారం గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ జేఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామం నుండి వందల సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మేమెంతో మాకంతా నినాదంతో ముందుకు సాగుదామని పేర్కొన్నారు. భవిష్యత్తులో చట్ట సభల్లో అవకాశం కల్పించడంతోపాటు ముదిరాజ్ కార్పొరేషన్ అలాగే, ముదిరాజ్ బంధు పథకాలను మా బిడ్డలకు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల యూత్ అధ్యక్షులు సురేష్, మహిళా మండల అద్యక్షురాలు జయమ్మ, మండల ముఖసలహాదారుడు



రిపోర్టర్ బలరాం , మండల కోశాధికారి కొంపెల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, సర్పంచ్ మంజుల రమేష్‌లు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ సాధనకు ముత్తిరెడ్డి అడ్డంకి

### -ఎన్నికల ప్రకటన వెలువడక ముందే డివిజన్ ప్రకటించాలి

### -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్

చేర్యాల, అక్టోబర్ 02, మనం న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అడ్డకంగా మారారని, ఎన్నికల ప్రకటన వెలువడక ముందే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌లు అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై పట్టణంలో చేపట్టిన దీక్షలు సోమవారం 22వ రోజుకు చేరాయి ఈ సందర్భంగా జేఏసి ఛైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్, కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కండువాలు కప్పి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌లు మాట్లాడుతూ గతంలో తాలూకా కేంద్రంగా, 261 నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేర్యాల నేడు కనుమరుగపోయి అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు అశాస్త్రీయంగా విడదీశారన్నారు. రాష్ట్ర మలిదశ ఉద్యమంలో కాలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. చేర్యాలలో పలు మండలాలు సిద్దిపేటలో, మరికొన్ని హుస్నాబాద్‌లో, మరికొన్ని గజ్వేల్ డివిజన్‌లలో కలపడం వల్ల ప్రజలకు సేవలు అందుకునేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. జేఏసి నేతృత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా చేర్యాల ప్రాంతాన్ని తల రెండు మండలాలు పార్లమెంట్ భువనగిరిలో ఉండడంతో చేర్యాల పరిస్థితి అగమ్మగోచరంగా మారిందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తన పదవి కోసం బట్టులు విప్పడం కాదు ఓట్లేసి గెలిపించిన చేర్యాల ప్రజల కోసం ప్రగతి భవన్ ముందు బట్టలు విప్పి ముఖ్యమంత్రి కేసీఆర్ చేత చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో సిపిఐ జిల్లా




కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కిష్టాపురం లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, వలబోజు నరసింహచారి, జంగిలి యాదగిరి, పొన్నబోయిన వెంకటేష్, గజ్జల సురేందర్, సిద్ధిరాం భద్రయ్య, పర్వతం చంద్రయ్యతోపాటుత దితరులు పాల్గొన్నారు.



## బాపుకు ఘన నివాళులు

చిన్నకోడూరు, అక్టోబర్ 02, మనం న్యూస్ః అహింస శాంతియుత మార్గాల ద్వారా దేశానికే స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ 154 జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా బాపు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నాడు గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నిజమైందన్నారు. పల్లెలు బాగుండాలనే తాపత్రయంతో సీఎం పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ పాలనలో ముందుకు సాగుతున్నారన్నారు. నేడు దేశానికి తెలంగాణ మోడల్‌గా నిలిచిందన్నారు. మండల పరిధి మాచాపూర్‌లో సర్పంచ్ బాబు, సికింద్లాపూర్‌లో జయవర్ధన్‌రెడ్డి, పెద్దకోడూరులో లింగమూర్తిలతోపాటు ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు జాతిపితకు నివాళులర్పించారు.



–ములుగులో... జాతిపిత బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ జాంగీర్‌లు అన్నారు. సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షులు కుక్కల బాబు గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అడుగుజాడల్లో నేటి యువత నడవాన్నారు. అహింస మార్గంతనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ శ్రీనివాస గౌడ్, సెక్రటరీ నరసింహారెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, ఎంపిపి లావణ్య అంజన్న గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, కొన్యాల బాల్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు దాస జగదీశ్వర్, కడపల నరసింహారెడ్డి, చంటి ,



# మహాత్మా....

రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

–చేర్యాలలో....చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అంకుగారి స్వరూపా రాణి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్‌రెడ్డి, చెవిటి లింగం, మంగోలి చంటి ఆడెపు నరేందర్, జుబేదా ఖాతూన్, సందుల సురేష్, తుమ్మలపల్లి లీల, పచ్చిమడ్ల సతీష్, కో ఆప్షన్ సభ్యులు , నాగేశ్వర్‌రావు, కమీషనర్ రాజేంద్ర కుమార్, మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

–కొండపాకలో.... గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుకునూరుపల్లి, కొండపాక, దుద్దెడ, మర్పడగ తదితర గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బొప్పాయిపల్లి, కొండపాక, మర్పడగ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

–నంగునూరులో... మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జెడ్పీటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలమాకుల, రాజ్‌గోపాల్‌పేట, ముండ్రాయి గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జేపి తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన



మహాత్మాగాంధీ జయంతి వేడుకలకు జెడ్పీటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మహాత్మాగాంధీ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, స్వాతంత్ర్యం కోసం ఉప్పు సతాయగ్రహం వంటి ఉద్యమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అన్నారు.

–దౌల్తాబాద్‌లో.. దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ ఫోటోకు పూలమాలలు వేసి ఎంపిపి గంగాధర్ సంధ్య, జెడ్పీటిసి రణం జ్యోతిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. మండల కేందరలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో సర్పంచ్‌లు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరిపచారు. సూరంపల్లిలో సర్పంచ్ అయ్యగారి నర్సింలు





పాలకవర్గంతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇపడిఓ రాజేష్, ఎంపిఓ గఫూర్ ఖాద్రి, మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పబ్బ అశోక్, జిల్లా శ్రీను, గంప రవి, అంజయ్య, శ్రవణ్, నరేష్, ఆంజనేయులు, శ్రీశైలం, నరేష్, పబ్బ మాధవి, పద్మ, మానస, నవ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

–కోహెడలో.... మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమరయోధుడిగా అహింసావాదిగా, యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన వ్యక్తిత్వం కలిగిన వారు గాంధీ అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలు, నినాదాలు మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, కోహెడ ఏఎంసి





ఛైర్మన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్, మాజీ జెడ్పీటిసి పొన్నాల లక్ష్మయ్య, తంగళ్లపల్లి ఎంపిటిసి కోన శేఖర్, కోహెడ మండల యూత్ అధ్యక్షులు జలిగం శంకర్, మైనంపల్లి, గ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

–రామచంద్రాపురంలో... తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ వార్డు కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు పర్స శ్యామ్‌రావు, తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు మాట్లాడుతూ మోహన్‌దాస్ కరమ్‌చంద్‌గాంధీ మనకు బ్రిటీషర్ల నుండి విముక్తి కల్పించారన్నారు. అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సాధించి దేశ ప్రజలకు స్వేచ్ఛను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తెల్లాపూర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మున్సిపల్ ఉపాధ్యోఉలు సంగెం పెంటయ్య, కార్యదర్శి కావలి రాములు, యూత్ ప్రధాన కార్యదర్శి అంతగిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు దళితబంధు ఇవ్వాలి

### మాలమహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి

గజ్వేల్, అక్టోబర్ 02, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలో గజ్వేల్ నుండి పోటీ చేసి తొమ్మిదేళ్లవుతుందని, ఇప్పటి వరకు దళితులకు ఏం చేసింది లేదని, దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మాలమహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళితబంధు గజ్వేల్‌లో అందరికీ ఇవ్వాలని, గజ్వేల్‌లో దళితులది భూములు రైల్వే లైన్‌కు డంప్‌యార్డుకు కాలువలకు సుమారు 35 ఎకరాల వరకు తీసుకున్నారు. అందుకుగానుదళితబంధులకు ఇవ్వాలని, దళితుల వద్ద భూమి తీసుకున్నారని, ఇప్పుడు ఒక ఎకరాల చొప్పున చూస్తే రెండు కోట్ల వరకు పోతుంది. అప్పుడు ఇచ్చిన రేటు రూ. 10.45 లక్షల వరకే ప్రభుత్వం కట్టించిందని, దళితులకు అన్యాయం చేస్తుందన్నారు. కేసీఆర్ పేరుకు గజ్వేల్‌లో జిగేల్ జిగేల్ అంటున్న సీఎం సొంత నియోజకవర్గంలో ఇప్పటి వరకు దళితులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా దళితుల పట్ల చొరవ చూపి గజ్వేల్ దళితులకు దళితబంధు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

